# పెన్ పవర్
## ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు


## ప్రతీ ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలి: చీకురుమెల్లి



**అమలాపురం రూరల్ పెన్ పవర్, ఆగస్టు,11:**బిజెపి అయినవిల్లి మండల కార్యవర్గ సమావేశం అయినవిల్లి మండలం పార్టీ కార్యాలయం నందు మండల అధ్యక్షులు కుడిపూడి చంద్రశేఖర్ అధ్యక్షత జరిగిన ఈ సమావేశం లో పి.గన్నవరం నియోజకవర్గం అసెంబ్లీ కన్వీనర్ చీకురుమెల్లి వెంకటేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ 15 వ తేది వరకు భారత ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి ఇంటిపై (హర్ ఘర్ తిరంగ్) జాతీయ జండాను ఎగరేసే విధంగా ప్రజలలో జాతీయ బావాన్ని పెంపొందించాలని సూచించారు. బిజెపి యువ మోర్చా ఆధ్వర్యంలో జాతీయ జండాలతో బైక్ ర్యాలీ నిర్వహించాలని, స్కూల్ విద్యార్థులతో త్రివర్ణ పతాకాలతో ప్రదర్శన కార్యక్రమం, స్వతంత్రోద్యమ నాయకులు విగ్రహాలు సుబ్రపరచి పూలమాలతో అలంకరణ, పరిసరాలలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించాలని వెంకటేశ్వరరావు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఓబీసీ కొప్పనాతి శ్రీరామచంద్రమూర్తి, మాజీ సోషల్ మీడియా సీనియర్ నాయకులు యనమదల వెంకటరమణ, మండల జనరల్ సెక్రెటరీ పాబోలు శివ, మండల ఉపాధ్యక్షులు గోకవరం రాజా గారు మరో ఉపాధ్యక్షులు పసలపూడి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ అసిస్టెంట్ బాధ్యతలు వేరొకరికి బాధ్యతలు- పీ. ఆర్. ఏ ఈ.

**రంగంపేట,పెన్ పవర్,ఆగస్ట్ 11:** రంగంపేట పంచాయతీ లోని రెండు సచివాలయాలకు గాను ఇంజనీరింగ్ అసిస్టెంట్ గా వెంకటాపురం సచివాలయానికి చెందిన ఇంజనీరింగ్ అసిస్టెంట్ ను ఇన్చార్జిగా గత ఎంపీడీవో నియమించారని మండల ఇంజనీరింగ్ అధికారి కే శ్రీనివాసరావు తెలిపారు. "మేజర్ పంచాయితీలలో నీటి పరీక్షలు లేవా "అంటూ పెన్ పవర్ లో వచ్చిన వార్తకు పీ ఆర్ ఏఈ స్పందించారు. రంగంపేట సచివాలయం రెండులోని ఇంజనీరింగ్ అసిస్టెంట్ను పంచాయతీరాజ్ ఏఈకి సహాయకుడిగా కలెక్టర్ నియమించారని తెలిపారు. గత సంవత్సరం సచివాలయం 1 లోని ఇంజనీర్ అసిస్టెంట్ దీర్ఘకాలిక సెలవు పై వెళ్లడంతో అప్పటి ఎండీఓ రామరాజు వెంకటాపురం సచివాలయంలోని ఇంజనీరింగ్ అసిస్టెంట్ ను రంగంపేట లోని రెండు సచివాలయాలకు ఇన్చార్జిగా నియమించారని తెలిపారు. ఈ విషయాలపై ప్రస్తుత ఇన్చార్జి ఎంపిడిఓ కి ఇతర అధికారులకు కూడా తాను ఆ ఉత్తర్వుల కాపీలను పంపించానని శ్రీనివాసరావు తెలిపారు. కాగా వెంకటాపురం ఇంజనీరింగ్ అధికారి తాను ఇన్చార్జి బాధ్యతలను నిర్వహించలేనంటూ అప్పటి ఎంపీడీవో కు స్పష్టం చేసినట్లు తెలిసింది. అతను రంగంపేటకు వచ్చి ఇక్కడ బాధ్యతలు స్వీకరించి పనిచేయడం లేదని ఇక్కడ సిబ్బంది చెబుతున్నారు .ప్రస్తుత ఎంపీడీవో ఈ విషయాలను పరిష్కరించాల్సి ఉంది.

పెన్ పవర్ EXCLUSIVE ఎఫెక్ట్

## నాలుగు లక్షల విలువైన ఎర్రచందనం ద దుంగలు

**ఎఫ్ ఆర్ వో కరుణాకర్**

**గంగవరం, పెన్ పవర్, ఆగస్టు 11:**
శనివారం బయ్యనపల్లి పంచాయతీ పాత రామవరం సమీపంలో సుమారు నాలుగు లక్షల రూపాయల విలువైన ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నట్లు పోక్స్ పేట ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ కరుణాకర్ తెలిపారు. దీనికి సంబంధించి ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. శనివారం ఉదయం పాత రామవరం గ్రామం సమీపంలో రామచక్రం చెరువు వద్ద ఒక రైతు పొలంలో రాజమహేంద్రవరం ఫ్లయింగ్ స్క్వాడ్ డీఎఫ్ ఓ త్రిమూర్తి రెడ్డి, డివిజనల్ ఫారెస్ట్ అధికారి భవిత ఆదేశాల మేరకు మరియు ఎఫ్ఆర్ఓ
సబ్ డి ఎఫ్ ఓ రామారావు, తనిఖీ చేయగా 81 దుంగలను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ విషయమే దర్యాప్తు చేయగా దొరమామిడి గ్రామానికి చెందిన పండ గంగరాజు అనే రైతుకు చెందినవిగా గుర్తించడం జరిగిందన్నారు. ఈ విషయమే రైతును విచారించగా వీటిని రవాణా చేసేందుకు గతంలోనే జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు చేసుకోవడం జరిగిందని అనుమతి కోసం వేచి చూస్తున్నామని రైతు తెలిపారన్నారు. చట్ట ప్రకారం ఎర్రచందనం దుంగలను రవాణా చేయాలంటే చట్టప్రకారం అనుమతులు పొందాలని
లేని పక్షంలో రైతుపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ తనిఖీలు డిఆర్ఓ టి రాజా, ఎఫ్ ఎస్ ఓ లు దుర్గాప్రసాద్, యోగేంద్ర, నూకరాజు, ఏ బి ఓ లు ప్రశాంత్ కుమార్, జగదీష్ శ్రీనివాస్,అరుణ, స్క్వాడ్ ఏ బి ఓ శ్రీనివాస్, రాజబాబుతదితరులు పాల్గొన్నారు.





## నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ




### జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి

**కాకినాడ.పెన్ పవర్ ఆగస్టు 11:**జిల్లా స్థాయిలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ( పీజీఆర్ఎస్) కార్యక్రమం కాకినాడ కలెక్టరేట్ లో గ్రీవెన్స్ హాలు నందు ఈ నెల 12 వ తేదీ ఉదయం 10 గంటల నుంచి 1:00 వరకు నిర్వహించడం జరుగుతుందని కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు అందరూ విధిగా హాజరు కావాలని ఆదేశించారు.

అదేవిధంగా రెవెన్యూ డివిజన్ , మండల స్థాయిలో నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్) కార్యక్రమం అన్ని మండలాల్లో సోమవారం ఉదయం 10:00 నుంచి మధ్యాహ్నం 1:00 వరకు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి వినతులను స్వీకరించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి వివిధ శాఖల అధికారులు, డివిజన్ స్థాయి అధికారులు ఉదయం 9.30 నిమిషాలకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమానికి హాజరు కావాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.

అర్జీదారులు ఈ విషయాన్ని గమనించాలని ఆయన కోరారు.

## కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా ముందుంటా.. తుమ్మలపల్లి



**జనసేనలో వందమంది చేరిక**

**జగ్గంపేట(గోకవరం), పెన్ పవర్, ఆగస్టు 11:** గోకవరం మండలం కామరాజుపేట గ్రామంలో కొమ్మూరు ప్రసాద్, మిట్టపల్లి వరప్రసాద్, మేడిశెట్టి జానకిరామ్,చర్మ కార్మికులు వారి అనుచరులు 100 మంది జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అనంతరం జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ చేతుల మీదుగా పార్టీ కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మీడియాతో మాట్లాడుతూ జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలకు రాష్ట్ర ప్రజలు ఆకర్షితులవుతున్నారని రానున్న రోజుల్లో జనసేన పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. అదేవిధంగా జనసేన నాయకులు గుల్లంపూడి ఆనంద్ మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ని, రానున్న రోజుల్లో ముఖ్యమంత్రిగా చూడాలంటే ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని అన్నారు. జనసేన పార్టీలో ఉన్న కార్యకర్తలకు నాయకులకు ఎటువంటి కష్టం వచ్చినా జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్, అండగా ఉంటారని కావున కార్యకర్తలు, నాయకులు ధైర్యంగా ముందుకు వెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గోకవరం మండల నాయకులు పదిలం మురళి, మండల ఉపాధ్యక్షులు గగిని దుర్గాప్రసాద్, బిజెపి మాజీ మండల అధ్యక్షులు ముక్క శ్రీనివాస్, బిజెపి జగ్గంపేట మీడియో కోఆర్డినేటర్ కాకి మణికంఠ, జనసేన నాయకులు రాజమంద్రపు నరసింహమూర్తి, గుల్లంపూడి నాగేశ్వరరావు, పారుపల్లి చలం,రాజమంద్రపు బాబురావు,కురుమళ్ళ వీరబాబు, మార్పిన చంద్రయ్య, రాజమంద్రపు శ్రీను, పుద్రె సింహాచలం, పుద్రె వెంకన్న, సుంద్రి అన్నవరం, మార్కొండ సుబ్బన్న,సుంద్రి బుజ్జియా, రాజమంద్రపు పెద్ద,సుంద్రి రామారావు, మార్కొండ సిమయ్య, మార్కొండ వెంకట్, కలవలపల్లి పోసియ్య, కలవలపల్లి వీరబాబు, మండల నియోజకవర్గ నాయకులు గ్రామస్తులు తదితరులు భారీగా పాల్గొన్నారు.

# ప్రతి ఇంటి మీద జాతీయ జెండా ఎగరాలి



**జీలుగుమిల్లి, పెన్ పవర్, ఆగస్టు 11:**దేశంలో జాతీయ సమైక్యత కొరకు ప్రతి ఇంటి మీద జాతీయ జెండా ఎగరాలని ఏలూరు జిల్లా బిజెపి కార్యదర్శి చాట్రాతి ప్రసాదు అన్నారు. ఆదివారం దర్భ గూడెం బిజెపి ముఖ్య నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు ఆగస్టు 13 నుండి 15 వరకు హర్ గర్ తీ రంగి కార్యక్రమం జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలలో జాతీయ భావం ఉండాలని ఉద్దేశంతో ప్రధాని నరేంద్ర మోడీ ఈ కార్యక్రమం చేయడం హర్షించదగ్గ విషయమని ఆయన అన్నారు. నా దేశం నా వ్యవస్థ అనే నినాదంతో బిజెపి పార్టీ ముందుకు వెళుతుందని ఆయన అన్నారు. జిల్లాలో బిజెపి సభ్యత నమోదు కార్యక్రమం వేగవంతం చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొరగం వెంకటలక్ష్మి, మండల బిజెపి అధ్యక్షులు కొండపల్లి ప్రసాదు, సీనియర్ నాయకులు పులగం సుబ్బారెడ్డి, దర్భగూడెం గ్రామ బిజెపి అధ్యక్షులు కేతిరెడ్డి నెహ్రూ రెడ్డి, నాయకులు యు శ్రీనివాస్, గుజ్జు ప్రసాదు, కే రాము, కేతిరెడ్డి రాజకుమారి, బుగ్గల శివరామకృష్ణ తదితర నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కొప్పాక కోట్నీస్ ని పరామర్శించిన ఎమ్మెల్యే ముప్పిడి



**తాళ్ళపూడి, పెన్ పవర్, ఆగస్ట్ 11:**మండలంలోని పైడిమెట్ట గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కొప్పాక కోట్నీస్ భార్య ఇటీవల మరణించారు. వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించిన కొవ్వూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు. వీరితో పాటు టుమెన్ కమిటీ సభ్యులు కంఠమణి రామకృష్ణ, దాయన రామకృష్ణ, నాయుడు హనుమంతరావు, పసలపూడి పుష్పరాజు, కందుల నాగు ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

## ఉచిత కంప్యూటర్ శిక్షణా తరగతులు ప్రారంభం





**ఆత్రేయపురం పెన్ పవర్ అగస్ట్ 11 :** మండలంలో ర్యాలి గ్రామంలోని అనూస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అది వారం పేద చిన్నారులకు ఉచిత కంప్యూటర్ శిక్షణ తరగతులను అనూస్ హోం వద్ద అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీకాంత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షురాలు అన్నపూర్ణ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలోని చిన్నారులకు కంప్యూటర్ పరిజ్ఞానాన్ని ఇవ్వాలని ఉద్దేశంతో ఈ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు లండన్ ఫిజియోథెరపిస్ట్ మోహిత్ ఉపాధ్యాయులు శ్యామ్ కుమార్ తేజశ్రీలు పాల్గొన్నారు.

## ఎస్సై రామకృష్ణను కలిసిన నాయకులు



**తాళ్ళపూడి, పెన్ పవర్, ఆగస్ట్ 11:**తాళ్ళపూడి పోలీస్ స్టేషన్ లో నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై రామకృష్ణని మర్యాదపూర్వకంగా కలిసిన బల్లిపాడు తెలుగుదేశం పార్టీ నాయకులు. ఉప్పులూరి రమేష్, మద్దుకూరి శంకరం, దుగ్గిరాల జగదీష్, ఉప్పులూరి సత్యనారాయణ, పెద్దేవం గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు గాంధీ తదితరులు ఎస్సైను కలిసిన వారిలో ఉన్నారు.

## నేడు సర్పంచులు, కార్యదర్శులకు శిక్షణ

**జగ్గంపేట, పెన్ పవర్ ఆగస్టు 11:** జగ్గంపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం జగ్గంపేట మండలంలోని గ్రామ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జగ్గంపేట మండల ప్రజా పరిషత్ అధికారి కె.వసంత కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 12వ తేదీ నుంచి 14వ తేదీ వరకు శిక్షణ జరుగుతుందన్నారు. ఈ శిక్షణకు పంచాయతీ సర్పంచులు, కార్యదర్శులు హాజరు కావాలన్నారు.




## భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో ఘనంగా హర్ ఘర్ తిరంగా బైక్ యాత్ర



**కాకినాడ.పెన్ పవర్ ఆగస్ట్ 11 :**భారతీయ జనతా యువమోర్చా అధ్యక్షులు చిట్రు పాపారావు అధ్యక్షతన హార్ ఘర్ తిరంగా అభియాన్ బైక్ యాత్ర కార్యక్రమం ఘనంగా నిర్వహించారు హర్ ఘర్ తో జోనల్ ఇంచార్జ్ మాజీ కార్పొరేటర్ సాలగ్రామ లక్ష్మీ ప్రసన్న, మరొక ఇంచార్జ్ అనిరుధ్ వర్మ, బిజెపి యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సలాది అనిల్ హార్ ఘర్ తీరంగ అభియాన్ కార్యక్రమం ఇంచార్జీ గా తీసుకోగా ఈ కార్యక్రమంలో బిజెపి యువమోర్చా జోనల్ ఇంచార్జ్ అనపర్తి వెంకటేష్ బీజేపీ యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దొడ్డి వీరేంద్ర బిజెపి యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కాద మూర్తి బైక్ యాత్ర లో భాగంగా జన సేకరణ చేసి విజయవంతం చేశారు.అనంతరం బిజెపి జిల్లా అధ్యక్షులు చిలుకూరు రామకుమార్ మాట్లాడుతూ బీజేపీ జాతీయ అధ్యక్షులు జె పీ నడ్డ గారు మరియు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు దగ్గుబాటి పురందేశ్వరి 11 నుంచి 15 వరకు హర్ ఘర్ తిరంగ నినాదంతో ప్రతి జిల్లా లో జాతీయ జెండాలతో బైక్ యాత్ర కి పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం భారతీయ జనతా యువమోర్చ ఆధ్వర్యంలో ప్రతి ఇంటి పై జాతీయ పతాకాన్ని ఎగరవేయాలి అని బైక్ యాత్ర చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి దాట్ల సూర్యనారాయణ రాజు, బి వి కే రాజు , కొక్కిలిగడ్డ గంగరాజు , బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు తుమ్మల పద్మజ, బిజెపి కాకినాడ పార్లమెంట్ కన్వీనర్ రంబాల వెంకటేశ్వర్లు, బిజెపి కాకినాడ రూరల్ కన్వీనర్ పితాని లీల, బిజెపి కాకినాడ సిటీ కన్వీనర్ గట్టి సత్యనారయణ, బిజెపి రాష్ట్ర మీడియా అధికార ప్రతినిధి పెద్దిరెడ్డి రవి కిరణ్,యెనిమిరెడ్డి మాలకొండయ్య, కవికొండల భీమ శంకర్, పాలిక రాజశేఖర్ , యువమోర్చ నాయకులు దేవిక, శివ, సూర్య, మీసాల చక్రి, చెక్క రమేష్, గాలి దేవర శేఖర్ తదితర బిజెపి నాయకులు బిజెపి విమోచన జిల్లా మండల నాయకులు పాల్గొన్నారు.

## కేంద్ర మాజీ మంత్రి దివంగత సంజీవరావు పేరును నగరపాలక సంస్థకు పెట్టాలి. వివై దాసు



**ాకాకినాడ.పెన్ పవర్ ఆగస్టు 11:** కాకినాడ నగరంలో నూతనంగా నిర్మిస్తున్న నగరపాలక సంస్థ భవనానికి కేంద్ర మాజీ మంత్రి దివంగత మల్లిపూడి శ్రీ రామ సంజీవ రావు పేరును పెట్టాలని అలాగే ఆయన విగ్రహాన్ని కాకినాడ భానుగుడు సెంటర్లో ఏర్పాటు చేసి సముచిత స్థానం కల్పించాలని ఆంధ్ర కాపు సద్భావన సంఘం డిమాండ్ చేసింది. మల్లిపూడి కుటుంబంలో ముగ్గురు కేంద్ర మంత్రులుగా బాధ్యతలు చేపట్టి కాకినాడ అభివృద్ధిలో చెరగని ముద్ర వేసుకున్నారని సంఘం పేర్కొంది. ఆయన పేరు ఏర్పాటుకు కాకినాడ సిటీ, రూరల్ ఎమ్మెల్యేలు తమ వంతు బాధ్యత తీసుకోవాలని సమావేశం కోరింది. ఆదివారం కాకినాడ ఎన్ఎఫ్సిఎల్ రోడ్డులో ఉన్న శుభం కాపు కళ్యాణ మండపంలో ఆంధ్ర కాపు సద్భావన సంఘ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి ఏసుదాసు మాట్లాడుతూ మల్లిపూడి కుటుంబం మూడు తరాలుగా కాకినాడ అభివృద్ధిలో భాగం ఉందని అందువల్ల ఆయనకు సముచిత స్థానం కల్పించి గౌరవం ఇవ్వాలని కోరింది. కాకినాడ నగరంలో ఉన్న సుమారు 50 డివిజన్లో 45 డివిజన్లో కాపు సామాజిక వర్గం వారు అధికంగా ఉన్నారని త్వరలోనే కమిటీలు నియమించనున్నట్లు చెప్పారు ఇంకా వన సమారాధన నిర్వహణ, విద్యార్థులకు ఉపకార వేతనాలు పంపిణీపై చర్చించారు. అలాగే రాష్ట్రంలో ఉన్న 23 ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎంపీలను తమ సామాజిక వర్గం చెందిన వారు ఉన్నారని వారిని తీసుకువచ్చి సద్భావన సంఘం తరఫున సన్మానిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాపు సద్భావన సంఘం గౌరవాధ్యక్షుడు బసవ ప్రభాకర్ రావు, నాయకులు చిట్నీడి శ్రీనివాస్, అడపా ప్రకాష్ నాయుడు, జల్లు రంగనాయకులు, కెవి రత్నాలు, పేపకాయల నానాజీ, దాడిశెట్టి శ్రీనివాస్, దూడ్ల నాగు, కొప్పిశెట్టి శ్రీనివాస్, మాధవరపు తిరుమలరావు, తదితరులు పాల్గొన్నారు.

## మేలైన ఔషధాలు అందించి కీర్తి పెంచాలి



**కాకినాడ.పెన్ పవర్ ఆగస్టు 11:** మేలైన ఔషధాలను అందుబాటు ధరలో వినియోగదారులకు అందించి కీర్తి ప్రతిష్టలు సొంతం చేసుకోవాలని జెఎన్టియు విసి డాక్టర్ కెవిఎస్జి మురళీకృష్ణ అన్నారు. ఆదివారం కాకినాడ భానుగుడి సెంటర్లో నూతనంగా ఏర్పాటు చేసిన కీర్తి మెడికల్ స్టోర్స్ను విసి ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవానికి డాక్టర్ ముక్కు కవిత జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన విసి మురళీకృష్ణ మాట్లాడుతూ నాలుగు రాష్ట్రాల్లో మేలైన ఔషధాలను అందించే కీర్తి మెడికల్ స్టోర్స్ నగరంలో ఏర్పాటు చేయడం ఆనందకరమన్నారు. ఇక్కడ అవసరమైనటువంటి జనరల్, బేబీ కేర్,సర్జికల్ వంటి మెడికల్ ఉత్పత్తులు అందించడం వీరి ప్రత్యేకత అని చెప్పారు. అతి తక్కువ లాభాన్ని గడిస్తూ అత్యధిక శాతం తగ్గింపును అందించి ఎంతో మందికి ఉపాధి కల్పిస్తున్న చైర్మన్ ఎల్ తిరుపతి రెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు చిట్ల కిరణ్, మూర్తి, సత్యప్రసన్ తదితరులు పాల్గొన్నారు. నాలుగు రాష్ట్రాల్లో అన్ని రకాల మందులు అందిస్తున్నామని తిరుపతి రెడ్డి చెప్పారు. లేని మందులను తీసుకొచ్చి వినియోగదారుని ఇంటికి ఇవ్వడమే తమ ప్రత్యేకతని తిరుపతిరెడ్డి తెలిపారు.

## జగ్గంపేటలో ఘనంగా కావిడి యాత్ర





**జగ్గంపేట, పెన్ పవర్, ఆగస్టు 11:** జగ్గంపేటలోని మార్వాడీలు ఆదివారం కావిడి యాత్ర ఘనంగా నిర్వహించారు. జగ్గంపేట విష్ణాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కావిడులు చేతపట్టి అక్కడ నుంచి జగ్గంపేట పురవీధుల మీదుగా సామర్లకోట భీమేశ్వర స్వామి ఆలయానికి వెళ్లారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ ప్రతి శ్రావణమాసంలో గోదావరి నది జలాలను సేకరించి ఆ జలాలను కావిళ్లలో నింపి సామర్లకోట భీమేశ్వరస్వామి ఆలయానికి వెళ్లి జలాలతో స్వామివారికి అభిషేకం చేస్తామన్నారు. ప్రతి ఏటా ఈ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జగ్గంపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ పాల్గొని కావిళ్ళు చేతపట్టి కొద్ది దూరం నడిచారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నెహ్రూ గెలుపుతో మొక్కులు చెల్లింపు





**జగ్గంపేట, పెన్ పవర్, ఆగస్టు 11:** జగ్గంపేట మండలంలో రెండవ రోజు మొక్కులు తీర్చుకునే కార్యక్రమంలో భాగంగా కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ సతీమణి జ్యోతుల లక్ష్మీదేవి ఆదివారం జగ్గంపేట మండలం క్లస్టర్ ఇంచార్జ్ జీను మణిబాబు క్లస్టర్ లో గల జగ్గంపేట, కాట్రావులపల్లి, నగరం గ్రామాలలో పలు అమ్మవారి ఆలయాలను సందర్శించి అమ్మవార్లకు చీర, సారె సమర్పించారు. ఈ సందర్భంగా లక్ష్మీదేవి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు అఖండ మెజారిటీతో తన మావయ్య జ్యోతుల నెహ్రూను ఎమ్మెల్యేగా గెలిపించిన సందర్భంగా తాను ఎన్నికల్లో మొక్కుకున్న మొక్కులు చెల్లించుకుంటున్నానన్నారు. ఇప్పటికే గోకవరం, గండేపల్లి మండలాల్లో ఆలయాలను సందర్శించానని జగ్గంపేట మండలంలో రెండో రోజు గ్రామాల్లో ఆలయాలను దర్శించుకుంటున్నానన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, ముసిరెడ్డి నాగేశ్వరరావు, వేములకొండ జోగారావు, సుంకర సీతారామయ్య, వెన్న వీరబాబు, ముత్యాల సత్యనారాయణ, కోడూరి సత్యనారాయణ, కాకర్ల కృష్ణాజి, తాతినేని నాగేశ్వరరావు, వైభోగుల కొండబాబు యాదవ్, జనసేన, తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గోనేడ-రామవరం కండి కాలువ వద్ద పొలాలు పరిశీలన



**జగ్గంపేట, పెన్ పవర్, ఆగస్టు 11 :** జగ్గంపేట మండలం రామవరం నుంచి కిర్లంపూడి మండలం గోనెడ గ్రామం వెళ్లే దారిలో కండి కాలువను ఆనుకొని ఉన్న పొలాలను ఆదివారం జనసేన పార్టీ జగ్గంపేట ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ పరిశీలించారు. కాలువ పక్కనే నీట మునిగిన పొలాలను పరిశీలించి రైతులకు ధైర్యం చెప్పారు. దుస్లాం, పోలవరం కాలువ నుంచి ఎక్కువగా కండి కాలువకు నీరు రావడం వల్ల ప్రతి ఏటా 400 ఎకరాలకు పైగా పంటలు నీట మునిగి నష్టం వాటిల్లుతుందని స్థానిక రైతులు తెలిపారు. దీనికి శాశ్వత పరిష్కారం చూపాలని ఇన్చార్జ్ తుమ్మలపల్లి రమేష్ ను రైతన్నలు కోరారు. దీనిపై అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటానని రైతన్నలకు రమేష్ భరోసా ఇచ్చారు.

# పిల్లలలోని ప్రతిభా పాటవాలను వెలికితీసిన బాలోత్సవం





- రెండోరోజు బాలోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు
- ఆటపాటలతో 32 విభాగాల్లో పోటీలలో పాల్గొన్న విద్యార్థులు

**ఆత్రేయపురం పెన్ పవర్ ఆగస్టు 11:**మన గడ్డపై నుండే ఎంతో మంది విద్యార్థులు దేశ వ్యాప్తంగా ప్రపంచవ్యాప్తంగా స్థిరపడి ఉన్నారని ఇలాంటి బాలోత్సవాలు నిర్వహించడం ద్వారా పిల్లలలోని ప్రతిభను గుర్తించి వారికి సముచిత స్థానం కల్పించుటకు ఒక మార్గం దొరికిందని స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు.ఆదివారం కోనసీమ బాలోత్సవం ముగింపు సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే బండారు మాట్లాడుతూ పిల్లలకు దేనియందు ఆసక్తి కలదో గుర్తించి ప్రోత్సహించడానికి ఈ పిల్లల పండుగ ఒక వేదికగా ఉందని తెలిపారు.భవిష్యత్తు సమాజాన్ని చూడాలంటే నేటి పిల్లలే రేపటి బావి భారత పౌరులని, భవిష్యత్తు సమాజం నైతిక విలువలు కూడిన సమాజం కావాలంటే విద్యా వంతులైన పిల్లలను తీర్చి దిద్దలన్నారు.స్కూల్ టీచర్ల సహాయ సహకారాలు వల్ల,న్యాయ నిర్ణేతలు సహకారాలు వల్ల పిల్లలు ఎంతగానో వారి నృత్య ప్రదర్శనలు, నాటికలు, ఎంతగానో అలరించాయని మనం ట్రస్ట్ మరియు జితేంద్ర సేవా ఫౌండేషన్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పిల్లల పండుగ ఎంతగానో అలంరించిందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా కొత్తపేటలో రెండు రోజులపాటు పండుగ వాతావరణం ఏర్పడిందని అన్నారు.బాలోత్సవంలో శని,ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని ప్రదర్శనలు నిర్వహించిన విద్యార్థులకు ప్రథమ,ద్వితయ,తృతీయ బహుమతులు మరియు విద్యార్థులకు మెడల్స్, ప్రశంసా పత్రాలను ఆయన చేతుల మీదుగా అందజేశారు. కోనసీమ బాలోత్సవం అధ్యక్షుడు కర్రి కాశీ విశ్వనాథం,మనం ట్రస్ట్ చైర్మన్ కట్టా వీరబాబు,జితేంద్ర సేవా ఫౌండేషన్ చైర్మన్ మట్టపర్తి జితేంద్ర, మనం ట్రస్ట్ ఇన్చార్జి యండూరి పవన్ కుమార్, గంగుమల్లరాజు, షేక్ అబ్దుల్ సత్తార్, కే.మణిలను శాలువాలతో సత్కరించారు. ఈ కార్ర్యమంలో స్థానిక సర్పంచ్ బూషి జయలక్ష్మి భాస్కరరావు, ప్రముఖ శిల్పి రాజ కుమార్ వడయార్, మండల టీడీపీ అధ్యక్షుడు కంఠంశెట్టి శ్రీనివాసరావు, పాలూరి సత్యానందం,రెడ్డి రామకృష్ణ, ఎంఈఓ ఎం.హరిప్రసాద్,సత్తిరాజు ఆదిత్య కిరణ్,తోట వెంకటేశ్వరరావు,అరుణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కారం వ్యవస్థ

- 9.30.కి డయల్ యువర్ కమిషనర్
- సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ సూచన



**కాకినాడ.పెన్ పవర్ ఆగస్ట్ 11 :**ప్రభుత్వ ఆదేశాల మేరకు సోమవారం ఉదయం పదిన్నర గంటలకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ భావన తెలిపారు. స్థానిక శారదా దేవి ఆలయం సమీపంలోని నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రజల నుంచి నేరుగా సమస్యలపై వినతులు స్వీకరిస్తామన్నారు.అలాగే ఉదయం 9:30 నుంచి పదిన్నర వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తున్నామన్నారు. కార్పొరేషన్ కార్యాలయ ఫోన్ నెంబర్ 0884-2357800 కు సమస్యలు తెలియజేయవచ్చని కమిషనర్ సూచించారు.డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ద్వారా ప్రజలు తమ సమస్యలను తెలియజేయవచ్చని కమిషనర్ సూచించారు. ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కమిషనర్ పేర్కొన్నారు.

## భూపతిపాలెం గురుకుల పాఠశాల నూతన కమిటీని అభినందించిన ఎమ్మెల్యే



**జగ్గంపేట, పెన్ పవర్, ఆగస్టు 11:** స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన భూపతిపాలెం గురుకుల పాఠశాల చైర్మన్ గల్లా రామచంద్రరావు, వైస్ చైర్మన్ అందే శివవెంకటదుర్గరాజీవ్, కమిటీ సభ్యులు జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూను ఆదివారం కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారిని ఘనంగా సత్కరించారు. నూతన కమిటీ మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో డార్మెంటరీ, భోజనశాల, మరుగుదొడ్లు అధ్వానంగా ఉన్నాయన్నారు. కళాశాల ఆవరణలో గల లైట్లు వెలగడం లేదని కనీస అవసరాలు అయినా విద్యుత్తు సరఫరా సరిగా ఉండటం లేదని, బోధన, బోధనేతర సిబ్బంది తక్కువగా ఉండవల్ల విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ముఖ్యంగా రహదారి సౌకర్యం కూడా అధ్వానంగా ఉందని విద్యార్థులు అనారోగ్యానికి గురైతే ఆసుపత్రికి వెళ్లేందుకు ఒక వాహనాన్ని కూడా ఏర్పాటు చేయించాలని ఎమ్మెల్యేకు తెలియజేశారు. దీనిపై ఎమ్మెల్యే నెహ్రూ స్పందించి తొందర్లోనే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో నూతన కమిటీ సభ్యులు డీ.లోవ ప్రసాద్, ఎన్.వెంకన్న బాబు, సిహెచ్ నాగరాజు, పి.వీరబాబు, టీ.ఆనంద్, ఐ.రాజు, టి.అప్పలరాజు, కే.గంగ వేణి, బి.బాబి, దాసరి దేవి తదితరులు పాల్గొన్నారు.

## మరిడమ్మ జాతరకు భక్తులు రద్దీ



**పెద్దాపురం, పెన్ పవర్, ఆగస్ట్ 11:** భక్తులపాలిట కొంగు బంగారంలా విరాజిల్లుతున్న మరిడమ్మ అమ్మవారి జాతర మహోత్సవాల సందర్భంగా ఆదివారం అధిక సంఖ్యలో భక్తులు పోటెత్తారు. అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. మరిడమ్మ దేవస్థానం అసిస్టెంట్ కమీషనర్ చేబ్రోలు రామ్మోహనరావు ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పెద్దాపురం డీఎస్పీ కె. లతాకుమారి పర్యవేక్షణలో సిఐ టి. క్రాంతి కుమార్, ఎస్ఐ వి. మౌనికలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు.



## పెద్దాపురం తహసీల్దార్ గా వెంకటలక్ష్మి



**పెద్దాపురం, పెన్ పవర్, ఆగస్టు 11:** పెద్దాపురం మండల తహసీల్దార్ గా సిహెచ్. వెంకటలక్ష్మి ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికల విధుల్లో భాగంగా ఇప్పటి వరకు పనిచేసిన తహసీల్దారు శేరెడ్డి శ్రీనివాసరెడ్డి తిరిగి సొంత జిల్లాకు వెళ్లిపోవటంతో వెంకటలక్ష్మిని తహసీల్దారుగా ప్రభుత్వం నియమించింది. ఈ సందర్భంగా డిప్యూటీ తహసిల్దార్ టి. కాంతారావు, కార్యాలయ సిబ్బంది, మండలానికి చెందిన వీఆర్వోలు తహసీల్దారుకు స్వాగతం పలికారు.

## మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు కలిసిన నల్లమిల్లి...



**అనపర్తి,పెన్ పవర్,ఆగష్టు 11.**మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడుని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆదివారం కలిశారు.

ఉదయగిరి నుండి ఉప రాష్ట్రపతి వరకూ, పల్లె నుంచి పద్మవిభూషణ్ వరకూ రాజకీయ ప్రస్థానాన్ని కొనసాగించిన వెంకయ్య నాయుడు 50 వసంతాలుగా ప్రజాజీవనంలో అలుపెరగని పయనం సాగిస్తూ 75 వసంతాలను (పంచ సప్తతి) పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా విజయవాడలో మురళి రిసార్ట్స్ లో ఆత్మీయ సంగమం కార్యక్రమంలో రామకృష్ణారెడ్డి ఆయనను కలిశారు. తనని తాను పరిచయం చేసుకుంటూ వెంకయ్య నాయుడుని శాలువా, పుష్పగుచ్ఛంతో అభినందించి ఆశీర్వచనాన్ని అందుకున్నారు.

## పెనుగొండ ఎస్సైగా కొప్పిశెట్టి గంగాధర్



**పెనుమంట్ర,పెన్ పవర్,ఆగస్టు 11:**పెనుగొండ సబ్-ఇన్స్పెక్టర్ గా కొప్పిశెట్టి గంగాధర్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన గతంలో మచిలీపట్నం సబ్-ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహించి బదిలీపై ఇక్కడకు వచ్చినట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ఎవరైనా పేకాట, కోడి పందాలు ఆడిన నిర్వహించిన కేసులు తప్పవని హెచ్చరించారు. యువత గంజాయి, బెట్టింగ్ తదితర ప్రలోభాలకు లోను కావద్దని కి తో కలిపారు. ప్రజలు సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. మండలంలో అసాంఘిక కార్యక్రమాలు ఎవరిని నిర్వహిస్తే పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని కోరారు.

# భార్యపై దాడిచేసిన భర్తపై కేసు

**ఆత్రేయపురం పెన్ పవర్ అగస్ట్ 11:** భార్యపై తగాధకు దిగి భార్యనే గాయపరిచిన సంఘటన ఆత్రేయపురం గ్రామంలో చోటుచేసుకుంది.ఆత్రేయపురం గ్రామానికి చెందిన చేకూరి ఉమాదేవి కి 2007 సంవత్సరం అయినవిల్లి మండలం మాగం గ్రామానికి చెందిన చేకూరి శివశేఖర్ రాజు తో వివాహం జరిగింది , వీరికి ఇద్దరు సంతానం. సుమారు సంవత్సరం నుండి గొడవలు నేపథ్యంలో విడిగా ఉంటున్నారు. శుక్రవారం సాయంత్రం 9 గంటల సమయంలో భర్త శేఖర్ రాజు ఆత్రేయపురం వచ్చి ఆమె భార్యతో తగాదాకు దిగి ఆమెను బెదిరించి, చాకుతో చేతులపై గాయపరిచాడు. ఉమాదేవి రక్తసారంతో కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రి నందు చికిత్స పొందుతూ ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆత్రేయపురం ఎస్ఐ ఎస్.శ్రీనివాసు తెలిపినారు.

## నేటి నుంచి నవోదయలో కబడ్డీ పోటీలు




**పెద్దాపురం, పెన్ పవర్, ఆగస్ట్ 11:** స్థానిక జవహర్ నవోదయ విద్యాలయలో ఈనెల 12 నుంచి 14వ తేదీ వరకు హైదరాబాద్ రీజినల్ లెవెల్ కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు వైస్ ప్రిన్సిపాల్ కాటా రామకృష్ణయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, కేరళ, పాండిచ్చేరి రాష్ట్రాల నుంచి సుమారు 600 మంది క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ పోటీలు ప్రారంభోత్సవ కార్యక్రమానికి కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి, పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు.

# రామ కృష్ణ మిషన్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం





- 300 మందికి వైద్య సేవలు

**గంగవరం/ రంపచోడవరం, పెన్ పవర్ ,ఆగస్టు 11:**రామకృష్ణ మిషన్ గిరిజన సంచార వైద్య శాల అధ్వర్యంలో రంపచోడవరం గ్రామ శివారులో గల గిరిజన సంచార వైద్యశాల లో ఆదివారం వైద్య శిభిరం నిర్వహించినట్లు రామ కృష్ణ మిషన్ కార్యదర్శి స్వామి పరిజ్ఞేయనందజీ మహారాజ్ తెలిపారు. ఈ వైద్య శిబిరంలో వైద్య నిపుణులు డాక్టర్ రాయుడు శ్రీనివాస్, డాక్టర్ సంపత్ కుమార్ పాల్గొని సుమారు 300మందికి వైద్య సేవలు అందించినట్లు స్వామీజీ తెలిపారు అవసరం అయిన వారికి 74మందికి రక్తపరీక్షలు, 08మందికి థైరాయిడ్ పరీక్షలు, 10మందికి ఫిజియథెరపీ లు చేసినట్లు స్వామీజి తెలిపారు. పరమహంస యోగానంద నేత్రలయం వేమగిరి వారిచే కంటి వైద్యశిబిరం నిర్వహించగా ఈ కంటి వైద్య శిబిరంలో 80మందికి కంటి పరీక్షలు చేసి 25మందికి కళ్లజోళ్లు అందిచారు. కంటి ఆపరేషన్ నిమిత్తం అయిదుగురిని, పరమహంస యోగానంద ఆసుపత్రికి తరలించారు.రామ కృష్ణ మిషన్ అందిస్తున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని, స్వామీజీ కోరారు. వైద్య శిబిరానికి హాజరైన రోగులకు సహాయకులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించినట్లు ఆయన తెలిపారు ఈ వైద్య శిబిరంలో క్యాంప్ కో - ఆర్డినేటర్ కానుమోను శ్రీనివాస్, నక్కా చంటి బాబు , వాలంటీర్ వెంకటలక్ష్మి సిబ్బంది పాల్గొన్నారు.



## గ్రంథాలయానికి కుర్చీలు బహుకరణ



**పెద్దాపురం, పెన్ పవర్, ఆగస్ట్ 11:** స్థానిక ప్రథమశ్రేణి శాఖా గ్రంథాలయానికి పట్టణానికి చెందిన జిగిని రాజేష్ ఖన్నా కుటుంబ సభ్యులు 15 కుర్చీలు అందజేసినట్లు గ్రంథాలయాధికారి పాలంకి నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగపడే ప్రభుత్వ శాఖల కార్యాలయాలకు దాతల సహకారం ఎంతో అవసరమన్నారు. గ్రంథాలయ సౌకర్యార్థం కుర్చీలు అందజేసిన దాతకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని గ్రంథాలయానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని రాజేష్ ఖన్నా తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది సింగం బుల్లియ్య, పాఠకులు కొమ్మన అప్పారావు, పి. రాజేష్, ఎల్. రాజు, కె. శివ, ఎస్. వీర చిరంజీవి, వై. శ్రీను, డి. సాయిరాం, తదితరులు పాల్గొన్నారు.

# స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

- జనసేన అధ్యక్షుడు సిద్దు

**గంగవరం ,పెన్ పవర్, ఆగస్టు 11:**రానున్న స్వతంత్ర దినోత్సవ వేడుకలు ప్రతి గ్రామంలో అంగరంగ వైభవంగా నిర్వహించాలని జనసేన మండల కమిటీ అధ్యక్షుడు కే సిద్దు కోరారు.

స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు పంచాయతీలకు పదివేల రూపాయలు చొప్పున కేటాయిస్తూ జనసేన అధ్యక్షుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకున్నారని దీంతో కూటమి ప్రభుత్వం పంచాయతీలకు విలువను పెంచిందన్నారు. స్వతంత్ర దినోత్సవ వేడుకలు గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని రాజ్యాంగ విలువలు స్థానిక సంస్థల పాలన వంటి అంశాలపై వ్యాసరచన క్విజ్ డిబేట్ వంటి పోటీలు క్రీడా పోటీలు నిర్వహించాలన్నారు.

